www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -121 శుక్రవారం 12 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

## ఆదాయం పెంచే విధానాలపై

# దృష్టి పెట్టండి

### అధికారులతో రేవంత్



హైదరాబాద్ జులై 11ప్రజావినికిడి:

రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు.ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు%అనంతరం రేవంత్ అధికారులతో మాట్లాడుతూ, వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

## 24 నుంచి తెలంగాణ

# అసెంబ్లీ సమావేశాలు

- సమీక్ష నిర్వహించిన అసెంబ్లీ స్పీకర్, మండలి ఛైర్మన్
- హాజరైన ప్రభుత్వ విప్ లు, సీఎస్, డీజీపీ
- 24 నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం



హైదరాబాద్ జులై 11ప్రజావినికిడి:

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 24 నుంచి జరగనున్నాయి. ఈమేరకు ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల నిర్వహణకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈరోజు అసెంబ్లీలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఈ మహా నగరానికి

# ఏమైంది?

### కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్

- ఇకనైనా కాంగ్రెస్ సర్కారు మేల్కొనాలి
- హైదరాబాద్ కేవలం రాజధాని కాదు..
- తెలంగాణ ఎకనామిక్ ఇంజిన్
- ట్విట్టర్ వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను
- ఎండగట్టిన కేటీఆర్

2లో.




## అభిప్రాయాలు తెలుసుకోవడానికే

# రైతు భరోసాపై సదస్సులు



2లో.

### ఉట్నూరు రైతు భరోసా వర్క్ షాప్‌లో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

- రైతు భరోసా పథకం విధివిధానాలపై
- అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు వెల్లడి
- అన్నదాతల అభిప్రాయాల మేరకే
- ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్న భట్టివిక్రమార్క



## గత పాలకులు వీరప్పన్ వారసులు

: బండి సంజయ్

నామాలు పెట్టుకుని..
వేంకటేశ్వరస్వామికి, టీటీడీకి,
పంగనామాలు పెట్టారు
తిరుమల శ్రీవారిని
దర్శించుకున్న బండి సంజయ్

2లో.

## యువతకు జాబ్స్ రాకుండా

# కేటీఆర్, హరీశ్‌రావు కుట్ర

### మంత్రి పొన్నం




హైదరాబాద్ జులై 11ప్రజావినికిడి:

యువతకు జాబ్స్ రాకుండా చేయాలని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కుట్ర చేస్తున్నారని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం గాంధీ భవన్ లో ఆయన మీడియా మాట్లాడారు. ప్రతి పక్షాల ఉచ్చులో పడొద్దని ఆయన సూచించారు. అభ్యర్థులు చదువుకోవాల్సిన సమయాన్ని వృధా చేసుకోవొద్దని కోరారు. మేథావుల అభిప్రాయం తీసుకొని త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుందన్నారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రాజకీయ ఆట కోసం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, హైదరాబాద్ ని మంత్రి కిషన్ రెడ్డి విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రిగా ఉండి ఐదు ఏండ్లలో హైదరాబాద్ కు ఏం చేశారో, ఎన్ని నిధులు తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ లు మిత్ర పక్షంగా ఉండి హైదరాబాద్ ను ఆగం చేసింది వాస్తవం కాదా? అని అన్నారు. అభివృద్ధిపై తమ మంత్రి వర్గంతో చర్చకు పిలిస్తే రాలేదని తెలిపారు. హైదరాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.



## కురియన్ కమిటీ పోస్టుమార్టం

### ఎందుకు

### ఆ లోక్ సభ స్థానాలు గెలుచుకోలేకపోయాం ?

హైదరాబాద్ జులై 11ప్రజావినికిడి:

పార్లమెంటు ఎన్నికల ఫలితాలపై కురియన్ కమిటీ పోస్టుమార్టం మొదలైంది. రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలుండగా కాంగ్రెస్ 8, బీజేపీ 8 చోట్ల విజయం సాధించాయి. హైదరాబాద్ స్థానాన్ని ఎంఐఎం నిలబెట్టుకుంది. పార్లమెంటు ఫలితాల్లో ఓటమికి కారణాలను తెలుసుకునేందుకు రాజ్యసభ మాజీ డిప్యూటీ చైర్మన్ కురియన్ నేతృత్వంలోని వేసిన త్రిసభ్య కమిటీ గాంధీ భవన్ లో చేరుకున్న కమిటీ మిగతాది 2లో...

# అభిప్రాయాలు తెలుసుకోవడానికే రైతు భరోసాపై సదస్సులు

ఆదిలాబాద్ జులై 11ప్రజావినికిడి:
: క్షేత్రస్థాయిలో రైతుల నుండి అభిప్రాయాలు సేకరించి పూర్తిస్థాయి మార్గదర్శకాలతో 'రైతుభరోసా' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో రైతు భరోసా విధివిధానాల ఖరారుపై ఉమ్మడి అదిలాబాద్ జిల్లా రైతుల నుండి అభిప్రాయాలు, సలహాలను క్యాబినెట్ సబ్ కమిటీ సేకరించింది. క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దినసరి సీతక్క, శాసనసభ్యులు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో కీలకమైన రైతు భరోసా పథకాన్ని ప్రజాక్షేత్రంలో రైతుల అభిప్రాయాలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేసి తీరుతుంది అన్నారు. అన్ని జిల్లాల్లో క్యాబినెట్ సబ్ కమిటీ పర్యటించి ప్రజా క్షేత్రం లో అభిప్రాయాలు సేకరించి ఈ అసెంబ్లీలో నివేదిక పొందుపరుస్తామని అన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం అందించే రైతు భరోసా పేద బడుగు వర్గాలకు న్యాయం చేసేదిగా ఉండాలని విజ్ఞప్తులు వస్తున్నాయని అన్నారు. రైతు భరోసా సాయం పై ఇప్పటివరకు ఎలాంటి పరిమితులు ఖరారు కాలేదని, గ్రామం యూనిట్గా తీసుకోవాలని రైతులు ఎక్కువమంది సూచిస్తున్నారని పేర్కొన్నారు. పోడు రైతులకు సర్కారు సాయంపై చర్చించి నిర్ణ నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



### బడా రైతులకు వద్దు.. 10 ఎకరాల పరిమితి విధించండి..

ప్రభుత్వం అందించే పంట పెట్టుబడి సాయం రాష్ట్ర ఆర్థిక భారం దృష్ట్యా పెద్ద రైతులకు పక్కనపెట్టి పేద, దళిత గిరిజన రైతులకు అందించాలని పలువురు రైతులు కోరారు. మెస్రం జంగు అనే గిరిజన రైతు మాట్లాడుతూ వర్షాధారంపైనే తాము పంట సాగు చేస్తున్నామని, ఖర్చులు పోను ఏమీ మిగడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా సగం వంతు, మిగిలిన సగం ఆర్థిక సాయం పట్టా రైతులకు అందించాలని అన్నారు. వెనుకబడిన అదిలాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పది ఎకరాల సాగు చేసే రైతులందరికీ తప్పకుండా రైతు భరోసా వర్తింపజేయాలని కోరారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సర్కారు పంటల సాయం నిలుపుదల చేయాలని, రియల్ ఎస్టేట్ భూములు, సాగుకు పనికిరాని బీడు భూములకు కూడా పంటల పెట్టుబడి సాయాన్ని ఆపివేయాలని ప్రకాష్, గుణవంతు, అనే రైతులు కోరారు .

### ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించండి.. ఎమ్మెల్యే పాయల్ శంకర్

రైతులకు విపత్తు సమయం లో పరిహారం అందించే ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, రైతుల ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. బడా పారిశ్రామికవేత్తలకు, మూడు పంటలు సాగు చేసే పెద్ద రైతులకు పంట పెట్టుబడి సాయం అందించకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పది ఎకరాలు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు.

### బడ్జెట్లో 20% నిధులు ఆదిలాబాద్ కు కేటాయించాలి.. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో 80 శాతం రైతులు వర్షాధారంపైనే పంటలు సాగు చేసి నష్టపోతున్నారని, ఈ జిల్లాకు ప్రభుత్వం స్పెషల్ ప్యాకేజీ అమలు చేయాలని అన్నారు. బడ్జెట్లో ఎక్కువ మొత్తం నిధులు ఖమ్మం జిల్లాకు వెళ్తున్నాయని చలోక్తిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ముందు వరసలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకంగా బడ్జెట్లో 20% నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు.
అనంతరం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ పథకం అమలులో రైతులు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకే ఉమ్మడి జిల్లాల సూచనలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు చెప్పారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ.. అన్ని వర్గాల రైతులను ఆదుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధు పథకంతో చేరువయ్యారని, ఈ పథకంలో ఆంక్షలు విధించవద్దని కోరారు. రైతులు,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార మాట్లాడుతూ.. రైతులకు పంటల పెట్టుబడి సాయం కింద రైతుభరోసా ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామన్నారు. ఆ హామీ అమలుకు తమ ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే నిధులను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలోనే రైతుభరోసా అమలుపై విధివిధానాల రూపకల్పన చేస్తామన్నారు. ఇందుకోసమే తమ ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని నియమించినట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి.. ప్రజలు, రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి విధివిధానాలు రూపొందించాలని నిర్ణయించినట్లు తెలిపారు.
క్యాబినెట్ సభ కమిటీ సభ్యుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నిజమైన రైతులకే రైతుభరోసా అందించేందుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ఆలోచనల మేరకు అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు రైతుభరోసా అందిస్తామన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ మరో సభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నిజమైన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. మరో 8 ఉమ్మడి జిల్లాల్లోనూ ప్రజల అభిప్రాయాలు సేకరిస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎంపీ గొడెం నగేష్ శాసనసభ్యులు అనిల్ జాదవ్, రామారావ్ పటేల్, హరీష్ రావు,వెడ్మ బొజ్జు , పెద్దపల్లి ఎంపీ వంశీ,జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఈ మహా నగరానికి ఏమైంది?

## కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ జులై 11ప్రజావినికిడి:
ఈ మహానగరానికి ఏమైంది అంటూ బీఆర్ఎస్?వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. గురువారం పలు అంశాలపై ఆయన ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. అంతేకాకుండా.. "బ్రాండ్ హైదరాబాద్" ఎందుకు మసకబారుతోంది.. విశ్వనగరంగా ఎదుగుతున్న వేళ.. ఎందుకింత కళ కోల్పోతోంది.. అని సగటు హైదరాబాదీకి అనిపిస్తుందని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ను ప్రేమించే ప్రతిఒక్కరిలో ఇదే ఆవేదన ఉందన్నారు. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ సిటీలో వరుస హత్యలు.. పేట్రేగిపోతున్న అంతరాష్ట్ర ముఠాల తీరు కనిపిస్తోందన్నారు.
రాజధాని హైదరాబాద్లో శాంతి లేదని.. నగర ప్రజల జీవితాలకు భద్రత లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం గారు స్వయంగా.. పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్కు వస్తున్నా.. పోలీసింగ్పై కమాండ్ ఏది అని ప్రశ్నించారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలపై కంట్రోల్ ఏది అని నిలదీశారు. ఓవైపు.. కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం.. పరిపాలనా వైఫల్యాన్ని వేలెత్తి చూపుతోందన్నారు. మరోవైపు పడగవిప్పిన హత్యల సంస్కృతి.. ప్రతి కుటుంబంలో వణుకు పుట్టిస్తోందన్నారు. ఇంకోవైపు.. తరలిపోతున్న పెట్టుబడుల పర్వం.. యువత ఉపాధి అవకాశాల్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

### గడియ గడియకు పవర్ కట్ ఏమిటీ?


కాంగ్రెస్ పవర్లోకి రాగానే గడియ గడియకు పవర్ కట్ ఏమిటీ? అని కేటీఆర్ ప్రశ్నించారు. సేఫ్ సిటీగా ఉన్న మహానగరంలో క్రైమ్ రేట్ ఎందుకు పెరిగిపోతోందన్నారు. ఇదేనా మీరు తెస్తానన్న మార్పు అని మండిపడ్డారు. విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి.. పదేళ్లు కష్టపడి పునాదులు వేస్తే.. అధికారంలోకి రాగానే ఆగం చేస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంతో పోటీపడే నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రగతికి అర్థాంతరంగా బ్రేకులు వేస్తే ఎలా?.. దేశ రాజధాని చుట్టూ రాజకీయ చక్కర్లు కొట్టడంపై ఉన్న శ్రద్ధ.. చిక్కుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర రాజధానిపై లేకపోతే ఎలా అని మండిపడ్డారు. హైదరాబాద్ అంటే.. కేవలం రాజధాని కాదు. "తెలంగాణ ఎకనమిక్ ఇంజన్" అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకనైనా.. కాంగ్రెస్ సర్కారు మేల్కొనకపోతే మన హైదరాబాద్ దెబ్బతింటే.. రాష్ట్రానికి కష్టమే కాదు.. యావత్ దేశానికి కూడా నష్టమన్నారు.

### సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకురండి

#### బండి సంజజ్కు బహిరంగ లేఖ

ఈసారి కేంద్ర బడ్జెట్లో సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ను తీసుకురావాలని కోరుతూ కేంద్రమంత్రి బండి సంజజ్కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి బహిరంగ లేఖ రాశారు. పదేళ్లుగా ప్రతి బడ్జెట్లో కేంద్రం తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని గుర్తు చేశారు. అనేకసార్లు పవర్లూమ్ క్లస్టర్ కోసం పది సార్లు కేంద్రానికి లేఖలు, స్వయంగా కలిసి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సారైనా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ను తెప్పించండని అభ్యర్థించారు. . కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా సూచించారు. . ఈసారి కేంద్ర బడ్జెట్లో సిరిసిల్లకు శుభవార్త అందేలా చూడాలని బండి సంజయ్ను కేటీఆర్ కోరారు.

# ఫ్రెండ్లీ కండక్టర్ అనూపరాణికి సజ్జనార్ అభినందన



హైదరాబాద్ జులై 11ప్రజావినికిడి:
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కు కండక్టర్లు, డ్రైవర్లే బ్రాండ్ అంబాసిడర్లని ఆ సంస్థ ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది కారణంగానే ఆర్టీసీ రోజూ లక్షలాది మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చుతోందంటూ ట్వీట్ చేశారు. రాజేంద్రనగర్ బస్ డిపో కండక్టర్ అనూపరాణిని ప్రశంసిస్తూ సజ్జనార్ ఈ వ్యాఖ్యలు చేశారు. గడిచిన 24 ఏళ్లుగా ఆర్టీసీ ప్రయాణికులకు నవ్వుతూ, నవ్విస్తూ సేవ చేస్తున్నారంటూ అనూపరాణిని కొనియాడారు. అనూపరాణిపై ఓ మీడియా సంస్థ ప్రచురించిన కథనాన్ని ఈ ట్వీట్ తో షేర్ చేశారు. రాజేంద్రనగర్ బస్ డిపోకు చెందిన రాగమల్ల అనూపరాణి ఫ్రెండ్లీ కండక్టర్గా గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు.

# గత పాలకులు వీరప్పన్ వారసులు

## : బండి సంజయ్




తిరుమల జులై 11ప్రజావినికిడి:
గత వైసీపీ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని విమర్శించారు. స్వామి వారిపై భక్తి లేని వారు నామాలు పెట్టుకుని... స్వామికి, టీటీడీ ఆస్తులకు పంగనామాలు పెట్టారని మండిపడ్డారు. ఇతర మతస్తులకు అధికారాన్ని అప్పగించి తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేశారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లు వీరప్పన్ వారసుల చేతిలో టీటీడీ పాలన సాగిందని సంజయ్ అన్నారు. ఎర్రచందనం కొల్లగొట్టి వేల కోట్లను సంపాదించారని చెప్పారు. ఎర్ర చందనం స్మగ్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని... వారిని వదిలి పెట్టబోమని అన్నారు. వేంకటేశ్వరస్వామి వారి దయ, భిక్షతో కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగానని చెప్పారు. ఈరోజు బండి సంజయ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ తో పాటు పలువురు బీజేపీ నేతలు కూడా స్వామి వారిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి హోదాలో స్వామి వారిని బండి సంజయ్ దర్శించుకోవడం ఇదే తొలిసారి.

# ఎందుకు ఆ లోక్ సభ స్థానాలు గెలుచుకోలేకపోయాం ?

## : కురియన్ కమిటీ పోస్టుమార్టం

(మొదటి పేజీ తరువాయి)
నియోజకవర్గాల వారీగా విడివిడిగా అభ్యర్థులతో ఓటమికి గల కారణాలపై ఆరా తీస్తోంది. కురియన్తో పాటు రకీబుల్ హుస్సేన్, పర్గత్సింగ్లు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. మూడు రోజుల పాటు వరుస భేటీలు ఉండనున్నాయి.ముందుగా సికింద్రాబాద్ సెగ్మెంట్ లో ఓటమికి గల కారణాలపై కమిటీ ఆరా తీసింది. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ఈ కమిటీతో భేటీ అయ్యారు. తర్వాత హైదరాబాద్ పార్లమెంటు అభ్యర్థి సమీర్ ఉల్లాతో కురియన్ నేతృత్వంలోని ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ మాట్లాడింది. మల్కాజ్ గిరి, చేవెళ్లలో ఓటమికి కారణాలపై అభ్యర్థులు సునీతా మహేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డిని అడిగి తెలుసుకుంది. వరంగల్ ఎంపీ కడియం కావ్యతోనూ కమిటీ మాట్లాడింది. విజయానికి దోహదపడ్డ అంశాలపై ఆమెతో చర్చించింది. ఇక మెదక్, మహబూబ్ నగర్ అభ్యర్థులు నీలం మధు, వంశీచంద్ రెడ్డితోనూ కమిటీ మాట్లాడనుంది.గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం మంచి పరిణామమని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అభిప్రాయపడ్డారు. దేశంలో ఏ రాజకీయ పార్టీలో కూడా ఇలాంటి పద్ధతి లేదని, ఇది కొత్త విధానమని అన్నారు. జరిగిన లోపాలు సరిదిద్దు కోవడానికి మంచి అవకాశమని చెప్పారు. తన ఓటమికి కొన్ని పొరపాట్లు జరిగాయని, వాటిని కురియన్ కమిటీకి తెలియజేశానని అన్నారు.కురియన్ కమిటీ గెలిచిన, ఓడిన అభ్యర్థులతో సమావేశమైందని వరంగల్ ఎంపీ కడియం కావ్య చెప్పారు. పలుచోట్ల ఓటమికి కారణాలు అడగారన్నారు.. బీఆర్ఎస్ ఓటు బీజేపీకి టర్న్ అయ్యిందనట్లు చెప్పానన్నారు. తాను లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నివేదిక ఇచ్చానని తెలిపారు. పార్టీ బలహీనంగా ఉన్నచోట ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కురియన్ అడిగారని అన్నారు.

# బైక్ ప్రమాదంలో మిస్టర్ తెలంగాణ మృతి



హైదరాబాద్ జులై 11ప్రజావినికిడి:
రోడ్డు ప్రమాదంలో ప్రముఖ బాడీ బిల్డర్, మిస్టర్ తెలంగాణ విజేత మహ్మద్ సోహైల్ (23) ప్రాణాలు కోల్పోయాడు. మహ్మద్ సోహైల్ అతని స్నేహితుడు మహ్మద్ ఖదీర్తో కలిసి జూన్ 29వ తేదీన సిద్దిపేట నుంచి మిరిదొడ్డి వైపునకు బైక్పై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. బైక్పై వేగంగా వెళ్తుండగా అదుపుతప్పి స్క్రాప్ ఆటోను ఢీకొట్టాడు. ఈ యాక్సిడెంట్లో తీవ్రంగా గాయపడిన అతను.. హైదరాబాద్లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.సిద్దిపేట జిల్లాకు చెందిన సోహైల్ అనేక జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, దక్షిణ భారత స్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్లను గెలుచుకున్నాడు. మిస్టర్ తెలంగాణ ఛాంపియన్షిప్లోనూ విజేతగా నిలిచాడు. బాడీ బిల్డింగ్లో గొప్ప భవిష్యత్తు ఉన్న సోహైల్.. ఇంత చిన్నవయసులోనే మరణించడం పట్ల అతని కుటుంబసభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# బండి సంజయ్ కుజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్నవీన్ పటేల్..



ప్రజావినికిడి,(హైదరాబాద్): కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు గురువారం బిజెపి స్టేట్ ఆఫీస్ లో ఘనంగా జరిగాయి ఈ జన్మ దిన వేడుకలకు వెళ్లిన జర్నలిస్ట్ నవీన్ పటేల్ బండి సంజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నవీన్ పటేల్ మాట్లాడుతూ, బండి సంజయ్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజలకు మంచి సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఈ సందర్భంగా నవీన్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

# విజయవంతం చేయండి

### మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్



ప్రజావినికిడి,(రంగా రెడ్డి): రంగారెడ్డి జిల్లా కొత్తపేట బాబు జగ్జీవన్ రావు భవన్లో శుక్రవారం జరగబోయే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నానికి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు.కాబట్టి విజయవంతం చేయాలని మహేశ్వరం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ పిలుపునిచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ఉద్యమకారులు ముందుకు రావాలని ఇప్పుడున్న ప్రభుత్వం ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ప్రొఫెసర్ కోదండరాం సార్ ను కోరుతామని తెలిపారు శుక్రవారం నాడు జరగబోయే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం గా నిర్వహించాలని ప్రతి ఉద్యమకారుడు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని ప్రతి ఉద్యమకారుడు తన సమస్యలను ఈ ఆత్మీయ సమ్మేళనంలో తెలపాలని కోరారు మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ఉద్యమకారులు తరలి రావాలని మహేశ్వరం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజు తెలిపారు.

## సహకార సంఘాల ద్వారా

# రైతులకు సకాలంలో రుణాలు

### రైతులకు రూ.1 కోటి 97 లక్షల రూపాయల రుణమాఫీ..
### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
### ప్రాథమిక సహకార సంఘాల మేనేజర్, సెక్రటరీలతో సమీక్ష..





ప్రజావినికిడి,(షాద్ నగర్):సహకార సంఘాల ద్వారా రైతులకు రూ. 6 కోట్ల 58లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం జరిగిందని, రైతులను ప్రాథమిక సహకార సంఘంలో సభ్యులుగా పెద్ద మొత్తంలో చేర్చుకొని వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు.షాద్ నగర్ నియోజక వర్గంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల మేనేజర్, సెక్రటరీలతో గురువారం స్థానిక ప్రభుత్వ కాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.నియోజకవర్గంలో మొత్తం ఆరు ప్రాథమిక సహకార సంఘాలలో 22,694 మంది సభ్యత్వాన్ని కలిగి ఉన్నారని, ఈ సహకార సంఘాల ద్వారా ఆరు కోట్ల 58లక్షల రూపాయల రుణాలను ఇప్పటివరకు రైతులకు మంజూరు చేశామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రుణమాఫీకి 3,138 మంది అర్హతను కలిగి ఉన్నారని తద్వారా రైతులకు రూ.1కోటి 97 లక్షల రూపాయల రుణమాఫీ అందుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. సహకార సంఘంలో ఎవరైనా సభ్యత్వాన్ని తీసుకోవాలనుకుంటే 330 రూపాయలు చెల్లించి,భూమి పాసుపుస్తకం ఉన్న రైతు ఎవరైనా సభ్యత్వాన్ని పొందవచ్చని తెలియజేశారు.

## ముస్లిమ్ గ్రేవీయార్డ్ పనులు ప్రారంభించిన: మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్..



ప్రజావినికిడి,(రాజేంద్రనగర్) రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీలో మంచిరేవులలో మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్,కమీషనర్ ప్రవీణ్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్ లంకల పద్మ వీర రెడ్డి తో కలిసి 30 లక్షల వ్యయంతో ముస్లిమ్ గ్రేవీయార్డ్ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గండిపేట మండల్ మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపి రెడ్డి,సింగల్ విండో మాజీ చైర్మన్ నెలిపల్లి బూచి రెడ్డి,మాజీ వార్డు సభ్యులు దొబ్బ లక్ష్మణ్, ఇంజనీర్ డిపార్ట్మెంట్ శేఖర్,దొబ్బ యాదయ్య,దొబ్బ భాస్కర్ ఎండీ.ఆఫ్జాల్,అక్బర్,అజాం,గౌస్,రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ 76వ క్యాటగిరిలో స్వర్ణ పథకం సాధించిన తెజావత్ సుకన్య బాయ్..

### శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలకిన బంధుమిత్రులు..



ప్రజావినికిడి,(శంషాబాద్):జులై 11, సౌత్ ఆఫ్రికాలో జరిగినఏసియా వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచా,ఛాంపియన్ లో తేజావత్ సుకన్య బాయి గోల్డ్ మెడల్ సాధించారు. సౌత్ ఆఫ్రికా నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ చేరుకున్న సుకన్య బాయికి తల్లిదండ్రులు బంధుమిత్రుల బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు.సౌత్ ఆఫ్రికా లో వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీలో 60 దేశాలు పాల్గొన్నాయని ఈనెల ఏడో తారీఖు సౌత్ ఆఫ్రికాలో జరిగిన ఏషియన్ సౌత్ ఆఫ్రికన్ పసిఫిక్ పవర్ లిఫ్టింగ్ 76వ క్యాటగిరిలో సుకన్య బంగారు పతకాని సాధించారు.భారతదేశం తరపున మరెన్నో బంగారు పథకాలను సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేయాలని ఆమె అన్నారు.తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూర్తి సహాయ సహకారాలతో ఈ స్థాయి వరకు ఎదిగానంటూ మంత్రి కి సుకన్య కృతజ్ఞతలు తెలిపారు.రేపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బంధుమిత్రులతో కలుస్తానని అన్నారు.

# "తెలంగాణ సాగునీటిరంగ పితామహుడు" నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్‌జన్మదినం..

### నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..





ప్రజావినికిడి,(హైదరాబాద్): క్రీ.పూ. 2550 సంవత్సరంలో ఈజిప్టులో స్టెప్ పిరమిడ్ కట్టిన ఇంజనీర్ "ఇమ్ హెూటెప్" ను ప్రపంచంలో మొదటి ఇంజనీర్ గా గౌరవిస్తాం. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యను భారతదేశపు మొదటి ఇంజనీర్ గా గౌరవించుకుంటాం. ఆయన పుట్టినరోజు సెప్టెంబర్ 15 ను "ఇంజనీర్స్ డే" గా జరుపుకుంటాం. హైదరాబాదు నగరాన్ని వరదల నుండి రక్షించడానికి ఒక వ్యవస్థను రూపొందించినపుడు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య కు గొప్ప పేరు వచ్చింది.
ఆ తర్వాత గర్వంగా చెప్పుకోదగ్గ ఇంజనీర్ "నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్". మనం నిజాంసాగర్ ప్రాజెక్టు గురించి ఇవ్వాల గొప్పగా మాట్లాడుకుంటాం.
ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి,అస్తిత్వంలో జరిగినట్టే మహానుభావుల గుర్తింపులోనూ అన్యాయం జరిగింది. అందుకు ఉదహారణే మన నవాజ్ జంగ్
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి రోజున ఇంజనీర్స్ డేగా అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం. అలీ నవాజ్ జంగ్ మొట్టమొదటి స్వదేశీ చీఫ్ ఇంజనీర్ గా రికార్డు సృష్టించారు. అలీ నవాజ్ జంగ్ కు చీఫ్ ఇంజనీర్ పదవిని అప్పజెప్పిన సందర్భంలో ఎ.టి.మెకంజీ..అనే బ్రిటీషు చీఫ్ ఇంజనీర్..
"నేను నా బాధ్యతలను నాకంటే ప్రతిభావంతుడికి, నాకంటే గొప్ప పరిపాలనా దక్షుడికి అప్పజెప్తున్నాను" అంటూ చెప్పారంటే ఆయన ఎంత ప్రతిభావంతుడో ప్రత్యక్షంగా చెప్పాల్సిన పనిలేదు.అంతటి గొప్ప ఇంజనీర్ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న "11వ తెలంగాణ ఇంజనీర్స్ డే"కు నన్ను ముఖ్యఅతిథిగా పిలవడం గౌరవంగా భావిస్తున్నా..
మీరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా భవన నిర్మాణానికి ఇంజినీర్లు 2 వేల గజాల భూమి అడిగారు ప్రభుత్వంలో చర్చించి మీకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటాం.మేం అకౌంట్స్ చూసే ప్రభుత్వం కాదు. అకౌంటెబిలిటీ చూసే ప్రభుత్వంఉద్యోగుల సమస్యలను తీర్చడానికి మేం సీరియస్ గా ప్రయత్నిస్తున్నాం.ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో మీ రిటైర్డ్ ఇంజినీర్ల సహకారం తీసుకుంటాం.మాది టీం వర్క్ కలిగిన ప్రభుత్వం.. మోనోపలి ప్రభుత్వం కాదు.మూసి తో దక్షిణ తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.అక్కడ మోడీ నమామి గంగా పేరుతో సభర్మతిని క్లీన్ చేసుకుంటే..గత ప్రభుత్వం దోచుకోవడమే పనిగా పెట్టుకుంది..కానీ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూసిని ప్రక్షాళన చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడబోతుంది.
ఈ కార్యక్రమంలో
ఆయన అంతంతమాత్రం టెక్నాలజీ ఉన్న ఆ రోజుల్లోనే 58 టీఎంసీల సామర్థ్యం కలిగిన నిజాంసాగర్ ప్రాజెక్టు ను నిర్మిస్తే అది ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉంది.కానీ,రెండు మూడేండ్ల కింద్ర కట్టిన సాగునీటి ప్రాజెక్టులు నెర్రెలుబారుతున్న సంఘటనలు ఇవ్వాల మనం పేపర్లలో,టీవీల్లో చూస్తున్నాం..దీనిపట్ల ఇంజనీర్లు ఆత్మవిమర్శ చేసుకోవల్సిన అవసరం ఉంది.
ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్లను సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మాజీ జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొ డాక్టర్ డి.ఎన్.రెడ్డి,ఎన్ఐటి వరంగల్ మాజీ డైరెక్టర్ పి.జీ శాస్త్రి డాక్టర్ జి. వెంకట సుబ్బయ్య, M.A.కరీం, ఎస్. జస్వంత్ కుమార్ చంద్రమౌళి,ప్రొ. రమణా నాయక్,ఐ. గణపతి రెడ్డి,డాక్టర్ సీతారామ్ బాబు, దేశపాండే తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం.. ఫలహారం

**సిద్దాపూర్ భూముల అవకతవకలపై మరో మారు రైతుల ఆందోళన..**

**అప్పనంగా పరిహారం సొమ్ము కాజేసిన వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు డిమాండ్.. - కుంభకోణం వెనక పెద్దలెవరో తేల్చాలి..**

**టిజిఐఐసికి కేటాయించిన భూమిలో 25 ఎకరాలు పేదల ఇళ్ల స్థలాలకు,సామాజిక అవసరాలకు కేటాయించాలని వినతి..**



ప్రజావినికిడి,(కొత్తూరు): అభివృద్ధి పేరుతో అమాయకుల భూములు లాక్కున్నారు.. అర్హులను కాదని అనునాయులకు పరిహారం సొమ్మును ఫలహారంగా పంచిపెట్టారు.. ఆదిలోనే చీకటి కుంభకోణంపై అనుమానాలు లేవనెత్తిన రైతులపై ఉక్కుపాదం మోపారు. అంటూ.. రంగారెడ్డి జిల్లా సిద్దాపూర్ రైతులు ఆందోళనకు దిగారు. సిద్దాపూర్ గ్రామ శివారులో సుమారు 330.34 ఎకరాల భూమిని గత ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి (ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్) కోసం టీజీఐఐసీకి అప్పగించిన విషయం విధితమే. ఇందులో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపులో కుంభకోణం జరిగిందని రైతులు ముందు నుండి ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా గురువారం రైతులంతా కలిసి పారిశ్రామిక పార్కు కోసం కేటాయించిన భూముల్లో కూర్చుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు, గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి భర్త కుమ్మక్కై తమకు అన్యాయం చేశారని వాపోయారు. పట్టా పాస్ పుస్తకాలు ఉన్నా, అసైండ్ భూముల్లో సాగు చేస్తున్న రైతులకు కాకుండా ఇతరుల పేర్లు చేర్చి పరిహారం సొమ్ము కాజేసినట్లు విమర్శించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ వేగంగా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అక్రమంగా పరిహారం సొమ్మును కాజేసిన వ్యక్తులపై, వారి వెనకున్న పెద్దలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.భూ సేకరణ ప్రక్రియ పూర్తయి నెలలు గడుస్తున్నా అభివృద్ధి పనుల్లో అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. ఒకసారి పారిశ్రామిక పార్కు.. మరోసారి ఎయిమ్స్.. ఇంకోసారి ఐటి హబ్.. పేరుతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసి భూములు లాక్కుందని వారు విమర్శించారు. అసలు ఈ భూముల్లో ఏం జరుగుతుందో కూడా అధికారులకు సైతం స్పష్టత లేకపోవడం విడ్డూరమన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం కేటాయించిన భూముల్లో 25 ఎకరాలను పేదల ఇళ్ల స్థలాలకు,సామాజిక అవసరాల నిమిత్తం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు

# పాఠశాల విద్య నుంచే అందించాలి..

### కె.యం. ప్రతాప్..






ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్లో,కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, స్కూల్ మేనేజ్మెంట్ వారు,కె ఐ ల్యాబ్స్ వారితో,పాఠశాల సైన్స్ పాఠ్యపుస్తకాలలో ఉన్న అంశాలపై పరిశోధనలు చేసి చూపించారు. విద్యార్థులతో కూడా పరిశోధనలను చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి, విద్యార్థులను ఉద్దేశించే ప్రసంగించారు .ఈ సందర్భంగా కె. యం.ప్రతాప్ మాట్లాడుతూ,శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు పాఠశాల విద్య నుంచే అందించాలన్నారు, విద్యతోపాటు పరిశోధనలు చేయించి అవగాహన కల్పించాలన్నారు.
చక్కటి కార్యక్రమాలను నిర్వహిస్తూ,విద్యార్థులకు మేధోశక్తిని పెంపొందిస్తున్నందుకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు,కె ఐ ల్యాబ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# జనాభా నియంత్రణకు ముందుకు రావాలి..

## షాద్ నగర్ వైద్యశాఖ జిల్లా ఉప అధికారి డాక్టర్ విజయలక్ష్మి..

## ప్రపంచ జనాభా దినోత్సవంర్యాలీ ప్రారంభించిన డాక్టర్ వి.విజయలక్ష్మి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
జనాభా నియంత్రణ కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జనాభా నియంత్రణను చేపట్టకపోతే భావితరాలకు భవిష్యత్తు అందాకారమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వైద్యశాఖ జిల్లా ఉపధికారి డాక్టర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు.
ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ఫరూక్ నగర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బూర్గుల మరియు చించోడ్ వైద్య ఆరోగ్య సిబ్బందితో షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి షాద్ నగర్ బస్టాండ్ చౌరస్తా వరకు నిర్వహించి,చౌరస్తాలో మానవహారం నిర్వహించి, అధిక జనాభాను నియంత్రించడానికి కావలసిన నినాదాలు చేశారు. ఈ 2024 సంవత్సరము జనాభా దినోత్సవం నినాదం “కానుపుల మధ్య దూరం తల్లి బిడ్డలకు శ్రేయస్కరం” మరియు అధిక జనాభా ...అభివృద్ధికి ఆటంకం జనాభా పెరుగుతుంది. వనరులు తగ్గుతున్నాయనీ కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు- దేశ ప్రగతికి ఆరోగ్య సోపానాలు
చిన్న కుటుంబం- చింతలేని కుటుంబం ఆరోగ్యంగా జీవించు ఆదాయాన్ని పెంచు
ఆరోగ్య రక్షణ పద్ధతులు పాటించు ౹ఆనందమైన జీవితం సాగించు
ఒక్కరు ముద్దు -ఇద్దరూ హద్దు,కుటుంబ క్షేమం ఆరోగ్య కేంద్రాల లక్ష్యం




అంటూ నినాదాలు చెప్పుకుంటూ ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలందరూ కూడా తాత్కాలిక పద్ధతులు పాటించి,జనాభాను నియంత్రించడంలో ముందుకు రావాలి అని,వారి ఆర్థిక సోమతను పెంచుకొని, వాళ్ళు కుటుంబము వ్యవస్థను బలపరుచుకోవాలని, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుదల కావాలని తెలియజేశారు. కాన్పు కాన్పుకు మధ్య దూరం పెంచినట్లయితే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు, ఫ్యామిలీ ప్లానింగ్ లో పర్మనెంట్ మెథడ్స్ ఆపరేషన్ కాకుండానే తాత్కాలిక పద్ధతులను ఉపయోగించి మీ యొక్క ఆరోగ్యమును కాపాడుకోవాలని తెలియచేశారు. హెల్త్ ఎడ్యుకేటర్



జె. శ్రీనివాసులు మాట్లాడుతూ,మన భారతదేశంలో జనాభా ఇతర దేశముల కంటే పెరిగిపోతుండడం వలన,అందరికీ సరియైన ఆహారము లభించక,అందరికీ సరియైన ఉపాధి లభించక,ఉద్యోగాలు లభించక,మన యొక్క కుటుంబాలు ఆర్థికంగా , సామాజికంగా,విద్యలో ఎదగలేక పోతున్నారు. అందువలన చిన్న కుటుంబాలు చింతలేని కుటుంబాలుగా ఉండి అందరూ జనాభాను అరికట్టడంలో సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల్ వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి,డాక్టర్ రాఘవేందర్,అలాగే ఎంఎల్ హెచ్పి వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్, జె.శ్రీనివాసులు,ఎం పి హెచ్ ఈ ఓ శ్రావణ్ కుమార్,హెల్త్ సూపర్వైజర్లు అమృత ,శ్రీ రామ,పి హెచ్ ఎన్ పుష్పలీల, రెడ్యా నాయక్,గౌస్ , రవి మరియు ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్ర రెడ్డి 33 వ వర్ధంతి కార్యక్రమం...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని చింతల్ సుదర్శన్ రెడ్డి నగర్ లో బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 33 వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, చెరుకుపల్లి సుదర్శన్ రెడ్డి,అలాగే బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో డా. ఎస్ మల్లారెడ్డి,బాలకిషన్,ప్రభాకర్ రెడ్డి,సాయి బాబా, బాలయ్య,రావుల శేషగిరి,శేకర్ యాదవ్,వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి,సదానందం,చండి శ్రీను,పి. రఘుపతి,కట్ట కుమార్ధారం సాయి,,సాయినాథ్ నేత,పున్నా రెడ్డి,పరుశ వేణు,సతీష్,దుర్యోధన్ రావు,రాజేశ్వర్ చారీ,పులి బలరాం,ఝాన్సీ,సురేష్ గౌడ్,గరిగే శేఖర్,మహేందర్,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,సాయిలు,శ్రీను ముదిరాజ్,నందు గౌడ్, శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,కూన మహేష్ గౌడ్,నాగదీప్ గౌడ్,మానస్ గౌడ్,నాగరాజు,మహేష్,శ్రవణ్,వర్మ, వినోద్,రాజ్ కుమార్,ఈశ్వర్,శ్యామ్,శివ,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కృష్ణారెడ్డి మృతికి కారణమైన కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి..

## సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కబ్జాదారుల ఇబ్బందులకు తట్టుకోలేక ఇంటి నుండి వెళ్లిపోయిన కొడుకు వార్త వినడం వల్ల తండ్రి మృతిచెందడం కుటుంబానికి తిరనిలోటని నేడు సీపీఐ నియోజకవర్గ నాయకులు బౌరంపేట్ లోని మాధవరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని వారికి సీపీఐ మద్దతు ఉంటుందని



తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు బౌరంపేట్ కమాన్ వద్ద మాట్లాడుతూ త్రిపుర ల్యాండ్ మార్క్ యాజమాన్యం దుర్మార్గంగా రైతు దొంతిరెడ్డి కి చెందిన భూమిని అక్రమించాలని సుమారు సంవత్సరం నుండి ప్రయత్నిస్తూన్నారని రైతు అమ్మను అని కృతనిశ్చయంతో ఉండటం వల్ల గతంలో కొంతమందిని తీసుకువచ్చి 2 సార్లు కొట్టించారని ఈ విషయం పై 4 ఎఫ్ ఐ ఆర్లు కేసులు నమోదయ్యాయిని, కోర్టు కూడా రైతుకు మద్దతు ఇవ్వడంతో ఇతరమార్గాలను ఎంచుకొని ఇబ్బందులకు గురిచేయడం వల్లే ఏమి చెయ్యలేక తను వెళ్లిపోవాల్సి వచ్చిందని సీపీఐ నాయకులతో రైతు మాధవరెడ్డి చెప్పడం జరిగిందన్నారు. కబ్జాదారులు కేసులకు భయపడకుండా ఇంతగా దౌర్జన్యానికి దిగడం అన్యాయమని వారి వల్ల నేడు ఒక రైతు మృతిచెందడం గోరమని కావున పోలీస్ అధికారులు వెంటనే కబ్జాదారుల పై కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని క్రతువులు అయ్యిపోయాక కమీషనర్ ను కలిసి వారికి న్యాయం చేయడానికి సీపీఐ ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్,అశోక్ రెడ్డి, యాదయ్య,ఆంజనేయులు,ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్.ఎల్.బి నగర్ నూతన కార్యవర్గం...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 128 - చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులు సమిష్టిగా పనిచేసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని,కాలనీ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బస్వరాజ్, సాయి రెడ్డి,పవన్, ఎన్.ఎల్.బి.నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు భరత్, మహేష్, కోశాధికారి బాలస్వామి గౌడ్, అనిల్ షిండే, ఉమాశంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి,సలహాదారులు సురేష్ గౌడ్,ప్రకాష్, సభ్యులు వాసుదేవ్, బ్రహ్మం,కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా

# నూతి శ్రీకాంత్ గౌడ్



ప్రజావినికిడి, (బంజారాహిల్స్):
తెలంగాణ ప్రభుత్వ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్ ను వెన్నెలశ్రీ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్(శివ) శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ,కష్టించే తత్వం, మృదు స్వభావి,పేదల పట్ల ప్రేమ కలిగిన ఆప్యాయత కలిగిన యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులు కావడం హర్షించ దగ్గ విషయమని తెలియపారు. రానున్న రోజుల్లో గొప్ప నాయకుడిగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# సిసీ రోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి దుండిగల్ 5వ వార్డులోని రూ. 15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మా రావు తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్



శంభీపూర్ క్రిష్ణ ... అనంతరం వారు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దు అని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణ యాదవ్,ఆనంద్ కుమార్,గోపాల్ రెడ్డి, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,యువ నాయకులు విష్ణు యాదవ్, నాయకులు ఉప్పరి క్రిష్ణ,అమరం ముత్యం రెడ్డి, శంకరప్ప, బాల్ రెడ్డి,నాగేష్,దార మహేష్,భాస్కర్, అప్ప,నవీన్,క్రిష్ణ రెడ్డి, కుమ్మరి క్రిష్ణ,రాజు, భాను, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముకుంద జ్యులారీస్ షో రూమ్ ప్రారంభోత్సవం...



ప్రజావినికిడి,(హైదరాబాద్):గురువారం రోజు సోమాజిగూడ గ్రీన్ ల్యాండ్ రోడ్డులో నూతనంగా ముకుంద జ్యువలరీ షో రూమ్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా ముకుంద జ్యులరీస్ షోరూం నిర్వాహకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ,మా యొక్క షో రూమ్ లుహైదరాబాద్ నగరంలో అలాగే ఖమ్మం కెపిహెచ్ బి కొత్తపేటలో మా బ్రాంచ్ లు ఉన్నాయని మేము ఊహించిన దానికంటే ప్రజలు మహిళలు మా షోరూంల వైపు ఎక్కువగా మొగ్గుచూపుతూ కొనుగోలు చేస్తున్నారని నరసింహారెడ్డి తెలిపారు. కొత్తపేట బ్రాంచ్ కి చెందిన నర్సింహారెడ్డి కోడలు ఆగు నికిత రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు ఆభరణాలు అంటే ఎంతో మక్కువ వాళ్లకు తగ్గట్టుగా మేము వారికి కావాల్సిన డిజైన్ల బంగారు ఆభరణాలను తయారు చేసి ఇస్తాము ఈఆషాడ మాసం సందర్భంగా బంగారం కొనుగోలు చేసిన వారికి తగ్గట్టు డిజైన్లను చేయించుకుంటే మేకింగ్ చార్జీలు వేయకుండానే తయారు చేస్తామని నికిత రెడ్డి ఈ ప్రారంభోత్సవ సందర్భంగా మీడియాతో చెప్పుకొచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు నాయకులు గోల్డ్ వ్యాపారస్తులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ప్రైవేట్ పాఠశాలలో అడ్డగోలు ఫీజుల ను అరికట్టాలని

## విద్య శాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన వేముగంటి సంపత్..


### పాఠశాలలో మౌలిక సదుపాయాలునిల్లు ఫీజులు వసూలు మాత్రం ఫుల్లు..



ప్రజావినికిడి,(నాగోల్):
ఉప్పల్ మండల విద్యాశాఖ అధికారి గూడల శశిధర్ కు ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులు సరిగ్గా లేవు వాటిని ఏర్పాటు చేయాలి అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను పిఈటి లను కూడా ప్రాథమిక ఉన్నత పాఠశాలల కు తగ్గట్టు గా ఉండేలా చూడాలి.. చిన్నపిల్లల విద్య భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది..అని వేముగంటి సంపత్ అన్నారు. కార్పొరేట్ ప్రైవేటు స్కూల్ల ల్లో జరుగుతున్నటువంటి దండిగా ఫీజు ల దోపిడీలను అరికట్టాలి. అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారుఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముగంటి సంపత్ ఎల్బీనగర్ అధ్యక్షులు ఉపేందర్ బండారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..

# కులాంతర వివాహం చేసుకున్న జంటకు 2.50 లక్షల నగదు ప్రోత్సాహకం చెక్కు అందజేత..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కులాంతర వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న జంటకు కులంతార వివాహ ప్రోత్సాహకం కింద మంజూరైన 2.50 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కె.పి.



వివేకానంద్ ఆ జంటకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ కె.శ్రీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# “రియల్టర్ కేకే” హత్యకు పక్కా స్కెచ్..!



- బాడీగార్డ్ గా వచ్చి భయంకరంగా చంపాడు..
- షాద్ నగర్ శివారులో రియల్ వ్యాపారి దారుణహత్య ఉదంతం..
- హత్యకు ప్రధాన సూత్రధారి బాబా వెనుక ఉన్నది ఎవరు..?
- ఆస్తుల విషయంలో కుటుంబ సభ్యుల పాత్ర పై పోలిసుల అనుమానం..
- అన్ని వివాదాస్పద భూములే రియల్టర్ కేకే వ్యాపారం..
- కబ్జాలు.. దౌర్జన్యం అతని నైజం..
- కబ్జా చేసిన స్థలాల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల నివాసం..
- పోలీసుల అదుపులోనే బాబా..?
- భూమి వ్యవహారాల్లో ఇతరులను వాడుకోని వదిలేసే వైనం..
- పదిహేను రోజుల క్రితమే మళ్లీ విధుల్లో చేరిన బాడీగార్డ్ బాబా
- మొదటి నుండి వ్యాపారంలో “కేకే”ది క్రిమినల్ బుర్ర





ప్రజావినికిడి,(షాద్ నగర్):

నమ్మిన వాళ్లు వెంట సోపతి చేసిన వాళ్లే రియాల్టర్ కేకేను హతమార్చేందుకు పక్కా స్కెచ్ వేశారు. ఆది నుండి అంతం వరకు రియాల్టర్ కుమ్మరి కృష్ణ ఉదంతం వివాదాస్పదమే..! వ్యాపార లావాదేవీల విషయంలో తన మన తేడా లేకుండా క్రిమినల్ బుర్రలు ఉపయోగించేవాడని అతనితో దగ్గరగా వ్యాపారం చేసిన వాళ్ళు చెబుతున్నారు.
దాదాపు పదివేల కోట్ల రూపాయల ఆస్తులను కూడగట్టిన కుమ్మరి కృష్ణ జంట నగరాల్లో కేకే కన్వెన్షన్ ద్వారా అందరికీ సుపరిచితుడు. రియల్ రంగంలో బాగా అందెవేసిన చెయ్యి. నిన్న షాద్ నగర్ పట్టణ శివారులోని కమ్మదనం గ్రామంలో ఉన్న కేకే ఫామ్ హౌస్ లో తన అంగరక్షకుడు గా ఉన్న బాబా చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. ఇంట బయట అనేక వివాదాలు చుట్టుముట్టిన నేపథ్యంలో కేకే హత్య ఇప్పుడు రియల్ వ్యాపారంగంలో సంచలనం రేపుతుంది. భూ కబ్జాలు, దౌర్జన్యం, తెలివితేటలు ప్రదర్శిస్తూ సామాన్యుల భూములను తీసుకొని వారిని ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపే నైజం ఉన్న రియల్టర్ కేకేను పగ ప్రతికాలంతో చంపి ఉండొచ్చని అతనితో దగ్గరగా వ్యాపారం చేసిన వారు కొందరు అంటుండగా, మరికొందరు కుటుంబ తగాదాల వల్లే బాబాతో హత్య చేసి ఉంటారని మరికొందరు అంటున్నారు. నిన్న జరిగిన హత్య అవుదాం తర్వాత నిందితులు పోలీసులకు లొంగిపోయినట్టు విశ్వసనీయ సమాచారం. రియాల్టర్ కేకే వ్యవహారంలో మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూసే అవకాశాలు లేకపోలేదు. కేకేకు బహు భార్యత్వ సమస్యలు కూడా ఉన్నాయి. ఆయనకు ముగ్గురు భార్యలని ఒకరు మృతిచెందగా మరో ఇద్దరు తో ఉంటున్నారని చెబుతున్నారు. రియాల్టర్ కేకే వద్ద గతంలో సుదీర్ఘకాలం పనిచేసిన బాబా కెకె చెప్పిన అనేక పనులు చేశాడని తెలుస్తుంది. అనేక కేసుల్లో ఆక్రమణల్లో వీరి భాగస్వామ్యం ఉన్నట్టు సమాచారం. అయితే కేకే ఇటీవల కాలంలో బాబాలు పనిలోని తీసేశారు. 15 రోజుల క్రితం కాళ్ళ వేలపడి బాబా మళ్లీ కేకే వద్ద పని కుదుర్చుకున్నాడు. వచ్చిన కొద్ది రోజుల్లోనే నమ్మకం గా నటించి చివరకు కేకేను కడతేరించాడు. అంటే ఈ ఉధంతంలో బాబా ఉద్దేశపూర్వకంగా అతని వెనుక ఎవరో ఉంటూ ఈ పని చేయించారని క్లియర్ కట్ గా అర్థమవుతుంది. బాబా వెనుక ఉన్నది ఎవరు కుటుంబ సభ్యుల పాత్ర ఏంటి బయట భూతగాదాల వల్ల ఏర్పడ్డ శత్రువుల పరిస్థితి ఏంటి అన్న కోణంలో పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. స్థానిక ఏసిపి ఎన్సీ రంగస్వామి నేతృత్వంలో దర్యాప్తు బృందాలు పరిశోధన చేపట్టాయి.

కమ్మదనంలో కబ్జా బాగోతం..

కమ్మదనంలో తన ఫామ్ హౌస్ సమీపంలో మరో 18 ఎకరాల్లో రియల్ వ్యాపారి కమ్మరి కృష్ణ కబ్జా పెట్టినట్టు సమాచారం అందుతుంది. భూముల వ్యాపారంలో మొదట నమ్మించి మచ్చిక చేసుకున్న తర్వాత ఏదో రకంగా భూములను కైవసం చేసుకునేందుకు నానారకాలుగా కృష్ణ యాగి చేస్తాడని మార్కెట్లో ఇతనిపై విమర్శలు ఉన్నాయి. నమ్మించి భూములు ఇచ్చిన వారికి కూడా సరిగ్గా డబ్బులు చెల్లించే రకం కాదని, పైసల కోసం మొండికేసేవాడని చెబుతున్నారు.
చాలామందికి కమిషన్లు కూడా ఎగ్గొట్టినట్టు సమాచారం ఉంది. అసలు కృష్ణ వ్యాపారం భూముల కొనుగోలు ఒక శైలి అనుసరిస్తూ ఉంటాడు. కృష్ణ వివాదాస్పద భూముల తప్ప ఇతర భూములు కొనుక్కోడు. వివాదాస్పద భూములు అడుగుపెట్టడం వాటిలో ఉన్న చిక్కులను పరిష్కరించి ఆ భూమిని అతి తక్కువకు తీసుకొని మార్కెట్లో ఎక్కువ ధరకు విక్రయిస్తూ వ్యాపారం చేస్తూ ఉంటాడు. హైదరాబాద్ నగరంలో కూడా ఎన్నో విలువైన భూములు ఆస్తులు ఇతని సొంతం అయ్యాయి. గతంలో ఓ హత్య కేసులో కూడా ఇతని ప్రమేయం ఉన్నట్టు సమాచారం. సొంత ఇంటి నుండి మొదలుకొని బయట మార్కెట్ లో అందరితో ఏదోరకంగా కమ్మరి కృష్ణ వివాదాస్పదంగానే ఉంటున్నాడు. తన వద్ద పనిచేసే అంగరక్షకుడు బాబా విషయంలో కూడా గతంలో అనేక పనులు అతనితో చేయించుకుని చివరకు అతన్ని కూడా ఉద్యోగం నుండి తొలగించాడని, ఇతని మాటలు నమ్మి కొన్ని కేసుల్లో జైలుకు వెళ్లినా కూడా పెద్దగా పట్టించుకోలేదని బాబాలో ఉన్న కసిని చూసి కృష్ణకు వ్యతిరేక వర్గం వారు ఈ పని కూడా చేసి ఉండవచ్చని అనుమానాలు బలపడుతున్నాయి. అయితే అది కుటుంబ నేపథ్యంలో జరిగిందా? లేక భూవివాదాల నేపథ్యంలో జరిగిందా? అన్న విషయంలో పోలీసులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారి కేకే హత్య సంచలనంలా ఈ ప్రాంతంలో దావణంలా వ్యాపించింది.

## మృతుడు కృష్ణ బాబా వెనుక ఎవరు?

కృష్ణకు వేల కోట్లకుపైగా ఆస్తులున్నాయని, కొన్ని వివాదాస్పదమైనవని, నగరంలో ఇతనిపై భూ ఆక్రమణ కేసులున్నట్లు, మాజీ రౌడీషీటర్ అని తెలిసింది. ఇతని మొదటి భార్యకు ఇద్దరు కొడుకులున్నారు. మూడో భార్య సంతానం మొదటి పుట్టినరోజు వేడుకలు 4 నెలల క్రితం నగరంలో చేశాడు. హత్యలో కుటుంబ సభ్యుల హస్తం కూడా ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులు లొంగిపోయినట్లు సమాచారం అందుతుంది. బుధవారం బాబాతోపాటు మరో వ్యక్తిగత సహాయకుడిని కృష్ణ షాద్ నగర్ సమీపంలోని మరో వ్యవసాయ క్షేత్రానికి పంపించినట్లు తెలిసింది. కృష్ణ ఫాంహౌసు వెళ్లిన విషయం తెలుసుకున్న బాబా ఫోన్ ఛార్జింగ్ పెట్టాలని అక్కడికి వచ్చాడు. కొంతసేపటికి మరో ఇద్దరు వచ్చారు. ఇద్దరు కృష్ణ కాళ్లు చేతులు పట్టుకోగా మరొకరు గొంతు కోసి హత మార్చారు. నిందితుల్లో ఇద్దరు కారులో దగ్గరలోని బంకులో పెట్రోల్ పోయించుకొన్నారు.

## నమ్మినవాడే నయవంచకుడయ్యాడు..


సహాయకుడిగా ఉంటూనే యజమాని ప్రాణం తీశాడు బాబా. షాద్ నగర్ పరిధిలో జరిగిన ఘటన పూర్తి వివరాలివీ.. గండిపేట మండలం హైదర్ షా కోట్ కు చెందిన కమ్మరి కృష్ణ (55) రియల్ ఎస్టేట్ వ్యాపారి. కమ్మదనంలో ఫాంహౌస్ ఉంది. బుధ వారం కృష్ణ మూడో భార్య పావనితో కలిసి అక్కడికి వెళ్లాడు. అదను కోసం చూస్తున్న కృష్ణ వ్యక్తిగత సహాయకుడైన బాబాతోపాటు మరో ఇద్దరు కత్తితో కృష్ణ గొంతుకోసి పరారయ్యారు. అతని అరుపులు విని పైఅంతస్తులో ఉన్న భార్యవచ్చి కృష్ణను శంషాబాద్లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడు. కృష్ణ దగ్గర బాబా వ్యక్తిగత సహాయకుడిగా కొన్నేళ్లుగా పనిచేస్తుండగా ఏడాది క్రితం అతడిని తొలగించారు. సరిగా పనిచేస్తానంటూ కృష్ణను బతిమాలడంతో 15 రోజుల క్రితమే విధుల్లోకి తీసుకున్నారని మరో భార్య పావని చెప్పారు.

# ప్రభుత్వ కమ్యూనిటి ఆసుపత్రిలో ఇష్టారాజ్యం..!


**వేళా పాలలు పాటించని వైద్య అధికారులు.. వైద్యం కోసం వచ్చిన వారు ఎదురుచూడాల్సిందే. నిత్యం ఇదే తంతు సమయ సమయానికి రాని వైనం..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో వేళకు రానీ వైద్యురాలితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులు డాక్టర్ రాక వారికోసం నిలువెల్లా కనులు చేసుకుని ఎదురుచూసే పరిస్థితి.ఒక్కరోజు అంటే ఏమో అనుకోవచ్చు కానీ ప్రతిరోజు ఇదే తంతు అని బాధితులు అంటున్నారు. ఉదయం 9 గంటలకు విధుల్లో చేరాల్సిన డాక్టర్ 10 దాటాక కూడా వస్తారో రారో తెలియని పరిస్థితి.తీరా దర్జాగా 11 గంటలకు లేక మరెప్పుడో వారికి తీరినప్పుడు ఇక్కడికి వస్తుంటారు. సొంత ఆసుపత్రులు పెట్టుకున్న వాళ్ల పరిస్థితి ఇంకోరకంగా ఉంది ఇక్కడ అని ప్రజలు విమర్శిస్తున్నారు.తమ ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటున్న వారిని ఒకరకంగా చూడడం, తమ ఆసుపత్రిలో వైద్యం చేసుకొని వారిని మరోరకంగా చూడడం ఈ కమ్యూనిటీ ఆస్పత్రిలో కామన్ గా మారిందని పేషెంట్లు అంటున్నారు. చాలామంది రోగులు ఈ ఆసుపత్రికి వచ్చి కొంతమంది వైద్యుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్ల తరబడి ఇక్కడ తిష్ట వేసిన అధికారులు కొంతమంది ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వేలకు వేల జీతం డబ్బులు తీసుకునే అధికారులు ఇలా వేలాపాల పాటించకుండా ఆలస్యంగా



విధులు నిర్వహించడం ఏమిటని రోగులు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలు, సుదూర ప్రాంతాల నుండి కమ్యూనిటీ ఆసుపత్రికి వైద్యం కోసం ఎంతోమంది వస్తుంటారు.అందులో ఉదయం వేళ తొమ్మిది గంటలకే వైద్యులు పేషెంట్లకు అందుబాటులో ఉండాల్సి ఉండగా వారు మాత్రం సమయానికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దాదాపు ఇప్పుడు ఉదయం 10:00 దాటిపోయింది.. కొంతమంది విధుల్లో రాకపోవడం ఉన్నతాధికారులకే తెలియాలి. ఆసుపత్రి కార్యనిర్వహణ అధికారి కూడా ఈ విషయంలో నోరు మెదపకపోవడం ఇలాంటి చేతులు తీసుకోవడం గమనార్హం..



# ట్రోలింగ్ పోస్టులు పెడితే ఊరుకోం..


## తెలుగు యూట్యూబర్‌లకు మంచు విష్ణు వార్నింగ్

ఎ సోషల్ మీడియాలో చిన్న పిల్లలు, హీరో హీరోయిన్లపై డార్క్ కామెడీ పేరుతో ట్రోలింగ్ చేస్తూ ఎవరైనా వీడియోలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. నటినటులను విమర్శిస్తూ చేసిన వీడియోలను, కామెంట్లను 48గంటల్లో తొలగించాలని లేకపోతే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మంచు విష్ణు హెచ్చరించాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక వీడియో విడుదల చేశాడు.తెలుగు వారు అంటే వరల్డ్ వైడ్‌గా మంచి గుర్తింపు ఉంది. తెలుగు వాళ్లు అంటే మర్యాదస్తులు, పద్దతిగా ఉంటారు, ట్రెడిషన్స్ ఫాలో అవుతారు అని చెబుతారు. కానీ ఈ మధ్య కాలంలో కొంతమంది తెలుగు యూట్యూబర్స్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయెన్సర్స్ అసభ్యకరంగా ప్రవర్తించడం వలన మొత్తం తెలుగు జాతికి ఈ చెడ్డ పేరు వస్తుంది. ఈ మధ్య తెలుగు యూట్యూబర్ ఫనుమంతు చిన్న పిల్లలపై చేసిన నీచపు కామెంట్లపై నా తమ్ముడు సాయి ధరమ్ తేజ్ స్పందించడం వలన ఈ ఘటన నాకు తెలిసింది. ఇది ఎంత భయకరంగా ఉంది అంటే తెలంగాణ ప్రభుత్వం దీనిపై స్పందించడం మంచి విషయం. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి థాంక్స్ చెబుతున్నాను.ఈ హనుమంతు నిజానికి మంచి కుటుంబం నుంచి వచ్చాడు అయిన కూడా ఇతడు ఇంతలా తండ్రి కూతుళ్లపై అసభ్యకరంగా కామెడీ చేసి ఎందుకు ఆనందపడుతున్నారనేది నాకు అర్థం కాలేదు. అది చాలా పెద్ద తప్పు. అసలు మన తెలుగువాళ్ళం అలాంటి వాళ్ళం కాము కానీ, కామెడీ పేరుతో ఇలాంటి వీడియోలు చేయడం కరెక్ట్ కాదని మంచు విష్ణు చెప్పుకొచ్చారు.అలాగే నటినటులను విమర్శిస్తూ చేసిన వీడియోలను, కామెంట్లను 48గంటల్లో తొలగించాలని లేకపోతే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మంచు విష్ణు హెచ్చరించాడు. ఇలాంటి వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసే వాళ్లపై సైబర్ సెక్యూరిటీ వాళ్లకు పిర్యాదు చేస్తామని విష్ణు హెచ్చరించారు. ఇక నుంచి సోషల్ మీడియాలో ఉన్న వారందరూ తమ తీరును మార్చుకోవాలని మంచు విష్ణు కోరారు.



# విడుదల తేదీని లాక్ చేసిన 'తిరగబడరా సామి'

టాలీవుడ్ యంగ్ హీరో రాజ్ తరుణ్ 'తిరగబడరా సామి' తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. పిల్లా నువ్వు లేని జీవితం ఫేమ్ ఏఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మాల్వీ మల్హోత్రా కథానాయికగా నటించింది.
తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా ఆగష్టు 2న విడుదల కానున్నట్లు ఆన్లైన్ లో స్పెషల్ పోస్టర్ ని విడుదల చేసి అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రఘుబాబు, బిత్తిరి సత్తి, మరియు రాచ రవి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో మకరంద్ దేశ్‌పాండే విలన్ పాత్రను పోషిస్తుండగా, మన్నారా చోప్రా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ చిత్రానికి భోలే షావలి సంగీతం సమకూర్చారు. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ మీడియా ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది.



# మిస్టర్ బచ్చన్ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

రవితేజ కథానాయకుడిగా హరీష్‌శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. బుధవారం ఈ సినిమాలోని తొలి గీతాన్ని విడుదల చేశారు. మిక్కీ జే మేయర్ స్వరపరచిన ఈ పాటను సాహితీ రచించారు. 'చిట్టిగువ్వ పిట్టలాంటి చక్కనమ్మా..బొట్టు పెట్టి పట్టుచీర కట్టుకోమ్మ జట్టుకట్టి చుట్టమల్లె చుట్టుకోమ్మా..' అంటూ చక్కటి భావాలతో ఈ పాట సాగింది. కశ్మీర్ నేపథ్యంలో చిత్రీకరించిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తనదైన శైలి వినోదంతో దర్శకుడు హరీష్‌శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని మేకర్స్ తెలిపారు. జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఆయనంక బోస్, రచన-దర్శకత్వం: హరీష్ శంకర్.

# నాన్న నేర్పించిన దారిలో దీపిక



బాలీవుడ్ నటి దీపికా పదుకొణే గర్భం దాల్చిన దగ్గర నుంచి ఎంతో కేరింగ్ తీసుకుంటుంది. కమిట్ అయిన ప్రాజెక్ట్ లన్నీ పూర్తి చేసిన నేపథ్యంలో ఎలాంటి టెన్షన్ తీసుకోకుండా ఇంట్లోనే గడుపుతుంది. ప్రస్తుతం నెలలు నిండుతోన్న సమయం కూడా. దీంతో ఇంట్లోనే సమయాన్ని గడుపుతుంది. అవసరం మేర భర్తతో కలిసి బయటకు రావడం మినహా మరే కార్యక్రమాలు పెట్టుకోలేదు. తాజాగా ఆమె ఎంతో ప్రశాంతవమైన వాతవావరణంలో సమయాన్ని గడుపుతున్నట్లు తెలుస్తోంది.ఆకాశం, పువ్వులు , సముద్రం వంటి అందమైన బొమ్మల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ తానెంత ప్రశాంతంగా ఉందన్నది చెబుతుంది. ప్రకృతిలో ఒడిలో ఆరుబయట సమయం గడపడం, విశ్రాంతి తీసుకోవడం, అవసరం మేర చిన్నపాటి ఎక్సరసైజ్ లు చేయడం వంటివి పనిగా పెట్టుకుంది. తాజాగా ఆ మూవ్ మెంట్స్ ని ఉద్దేశించి ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ చేసింది. %-%నేను కొంత సమయం పాటు పూర్తి భిన్నమైన లోకంలోకి వెళ్లిపోతున్నాను. రెగ్యులర్ స్పాట్ కి భిన్నంగా అదెంతో అహ్లాదాన్ని పంచుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మైండ్ లోకి ఎలాంటి చెడు ఆలోచనలు రానివ్వను. పూర్తి గా నాకు కావాల్సినంత స్వేచ్ఛ తీసుకుంటాను. ఇది నాన్న నాకు నేర్పించారు. ఇప్పుడు ఆయన పద్దతినే నేను ఫాలో అవుతున్నాను. నిజంగా మనసంతా ఉల్లాసంగా ఉంది. ఫ్రెష్ మైండ్ తో పనులు చేసుకుంటున్నాను%-% అని తెలిపింది. మొత్తానికి దీపిక పాపాయికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుంది. నెలలు నిండే సమయంలో ఈ సమయం ఎంతో కీలకమైనది. ఒత్తిడికి గురి కాకూడదు. ఆందోళన చెందకూడదు. రెగ్యులర్ గా డాక్టర్ చెకప్ లకు హాజరవుతుంది. అతి త్వరలో రణవీర్ -దీపిక ఇంట బుల్లి పాపాయి అడుగు పెడుతుంది.

# 7కోట్ల రూపాయల కొత్త కారుతో రామ్ చరణ్..



'ఆర్ఆర్ఆర్' మూవీతో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిన రామ్ చరణ్ కు ఉత్తరాదిన కూడా పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. చరణ్ తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్' కోసం ఆయన ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. సుకుమార్, బుచ్చిబాబు సినిమాలు కూడా లైన్ లో ఉన్నాయి. మరోవైపు ఇప్పటికే రామ్ చరణ్ వద్ద ఎన్నో ఖరీదైన కార్లు ఉన్నాయి. తాజాగా ఈ ఖాతాలో మరో ఖరీదైన కారు చేరింది. రోల్స్ రాయిస్ లేటెస్ట్ వెర్షన్ స్పెక్ట్రా కారును చరణ్ కొన్నారు. దీని ధర ఏకంగా రూ. 7.5 కోట్లు అని సమాచారం. తాజాగా ముంబైలో జరుగుతున్న ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ కొడుకు అనంత్ అంబానీ వేడుకలకు వెళ్లడానికి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు ఈ కారులోనే చరణ్ వెళ్లారు. తన భార్య ఉపాసన, కూతురు క్లీంకారలతో కలిసి ఆయన ముంబై వెళ్లారు. ఎయిర్ పోర్టుకు కారును చరణ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ వచ్చారు. మరోవైపు హైదరాబాద్ సిటీలో ఈ కారు ఫస్ట్ కస్టమర్ చరణ్ కావడం గమనార్హం.

# ధనుష్ 'రాయన్' పెద్దలకు మాత్రమే




తమిళ అగ్రనటుడు ధనుష్, రీసెంట్ సినిమా కథల ఎంపిక ప్రతీ ఒక్కరిని ఆశ్చర్య పరుస్తోంది. నేటివిటికి దగ్గరగా ఉండి, తన పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే సినిమాలు ఒకే చేస్తున్నాడు. అసురున్, వాడా చెన్నయ్, కెప్టెన్ మిల్లర్, కర్ణన్ ఆ కోవలో వచ్చినవే. వేటికవే భిన్నమైన కథ, సహజత్వమైన కథనం ఉండే చిత్రాలు. ఇలా విభిన్నమైన సినిమాలతో వరుస హిట్లు కొడుతున్నాడు ధనుష్.కెరీర్‌లో 50వ సినిమా చేస్తున్నాడు ధనుష్. ఈ హీరో నటిస్తూ స్వయంగా దర్శకత్వం వహించింన చిత్రం రాయన్. ఇటీవల విడుదలైన ఫస్ట్‌లుక్ గ్లిమ్స్ కు మంచి ఆదరణ లభించింది. ఈ సారి మరో న్యూ కాన్సెప్ట్ తో వస్తున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రం నుండి వచ్చిన మొదటి సింగిల్ సినిమాపై హైప్ మరింత పెంచింది. ప్రస్తుతం షూటింగ్ కంప్లీట్ చేసుకుని విడుదలకు రెడీగా ఉన్నాడు రాయన్.తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యకమాలు కంప్లిట్ చేసుకొంది. చిన్న చిన్న కట్స్ తో 'ఎ' సర్టిఫికెట్ జారీ చేసింది సెన్సార్ టీమ్. రక్తపాతం, హింస పాళ్లు కొద్దిగా ఎక్కువగా ఉండడంతో 'ఎ' జారీ చేశారు. 18 ఏళ్ల లోపు వయసుగలవారికి రాయన్ చూసేందుకు అనుమతి లేదు. ఈనెల 26న పాన్ ఇండియా భాషలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది రాయన్.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613